క్లుప్తంగా

బతుకమ్మ చీరలు పంపిణీ



బతుకమ్మ చీరలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు నందు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ శుక్రవారం ప్రారంభించి మహిళలకు బతుకమ్మ చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మజ, మెప్మా సిబ్బంది, ఆర్పీలు నీరజ, నాగమణి, డీలర్లు మురళి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం, ఖానాపురంలలో శుక్రవారం బతుకమ్మ చీరలను మహిళలకు జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి దుర్గ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కన్నయ్య, అపర్ణ, ఎంపీటీసీ మాధవి, నాయకులు వెంకట్, ధర్మ, డీలర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్హులకే 'గృహలక్ష్మి' అందించాలి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

వైరా: అర్హులైన పేదలందరికీ రాజకీయాలతో సంబంధం లేకుండా గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో తోట నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వైరా నియోజకవర్గ సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాంబాబు, సుధాకర్, నాగేశ్వరరావు, సమత, కుటుంబరావు, రమేష్, రామారావు, రాములు, రమణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న బానోత్ మదన్‌లాల్

ఏన్కూరు: వైరాలో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ గెలవడం ఖాయమని రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్, ఏన్కూరు మండల ఎన్నికల పరిశీలకుడు నల్లమల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. శుక్రవారం ఏన్కూరులో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యకర్తలు సమన్వయంతో కలిసి కట్టుగా పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ: మండలంలోని ముదిగొండ, న్యూలక్ష్మీపురంలలోని 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లలో ఇండస్ట్రీయల్ ఫీడర్ 1,33–11కేవీ పరిధిలో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అంతరాయం ఏర్పడనుందని ముదిగొండ సబ్ స్టేషన్ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భూ వివాదంలో వ్యక్తికి గాయాలు

చింతకాని: భూ వివాదానికి సంబంధించిన ఘర్షణ మండలంలోని రామకృష్ణపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అనంత సైదులుకు గ్రామ సమీపంలో.. భూమిలో ఉన్న గుట్టనుంచి రైల్వే మూడవ లైన్ పనులకు మట్టి తోలకం జరుగుతుంది. ఈ విషయంపై వివాదం నెలకొంది. దీంతో కొందరు వ్యక్తులు సైదులుపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేయడంతో అతని తలకు తీవ్ర గాయమైంది. బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నాటుసారా విక్రేతపై కేసు

కారేపల్లి: నాటుసారా తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కారేపల్లి పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. మండలంలోని నానునగర్ తండా గ్రామానికి చెందిన ధర్మావత్ సక్రు ఇంట్లో ఎస్ఐ పుష్పాల రామారావు, సిబ్బందితో తనిఖీ చేశారు. ఈమేరకు రెండు లీటర్ల నాటుసారా లభించడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు.



వైరా: సీపీఎస్ (గుట్టబడి)లో.. టిఫిన్ వడ్డిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



సత్తుపల్లి: ఎమ్మెల్యే వెంకటవీరయ్యకు టిఫిన్ వడ్డిస్తున్న కమిషనర్ సుజాత



మధిరరూరల్: విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ బడుల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం
- పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు, అధికారులు
- దసరా నుంచి అన్ని పాఠశాలల్లో మరూ
- హర్షం వక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సత్తుపల్లి/వైరా/మధిరరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములునాయక్, జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ లు తెలిపారు. శుక్రవారం సత్తుపల్లిలోని పాత సెంటర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన, వైరా సీపీఎస్(గుట్టబడి)లో, మధిరరూరల్ మండలంలోని ఖమ్మంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో.. సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని చిన్నారులతో కలిసి అల్పాహారం చేసి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైరాలో పాఠశాలలో చిన్నారులకు కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అనంతరం మధిరలోని స్థానిక మార్కెట్ యార్డులో మహిళలకు జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయటమే సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఉదయం పూట చాలా మంది పిల్లలు ఏమి తినకుండానే పాఠశాలలకు వెళ్లి అర్థాకలితో చదువులు కొనసాగిస్తున్నారు. దీంతో వారు చదువులపై శ్రద్ధ చూపలేక పోతున్నారన్నారు. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం ఉదయాన్నే అల్పాహార పథకాన్ని పెట్టి రోజుకో రకమైన అల్పాహారాన్ని అందజేయాలని నిర్ణయించిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా మన ఊరు – మన బడి కార్యక్రమంలో ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. విద్యార్థులకు రాగి జావ అందించటంతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి, తహసీల్దార్ యోగీశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, ఎస్‌కే.రఫీ, ఎంఈఓ బి.రాములు, మట్టా ప్రసాద్, ఎస్‌కే.చాంద్‌పాషా, నరుకుళ్ల శ్రీను, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, జెడ్పీటీసీ కనకదుర్గ, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, సీఎంఓ రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం నాగబత్తిని భాస్కరరావు, మధిరలో.. ఎంఈఓ ప్రభాకర్, డీసీసీబీ ఉపాధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీపీ లలిత, మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పిల్లల హాజరుశాతం పెంచండి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ కొండమ్మ

సత్తుపల్లిటౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని సత్తుపల్లి ఐసీడీఎస్ సీడీపీఓ ఎ.కొండమ్మ సూచించారు. పట్టణంలోని పాతసెంటర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరయ్యేలా అంగన్‌వాడీ టీచర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, సుజాత, రజిని, అంగన్‌వాడీ టీచర్లు టి.పద్మ, ఎం.కృష్ణకుమారి, పి.భవాని, నిర్మల, కె.రజనికుమారి, జె.కమలమ్మ, ఎస్‌కె రహ్మతున్నీసా బేగం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

వైరా: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం రాత్రి వైరాలో ఆ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 సంక్షేమ పథకాలు గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో కిసాన్ ఖేత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు పాలేటి నరసింహారావు, వేముల కృష్ణప్రసాద్, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, బత్తుల గీత, గుడిపూడి సురేష్, లక్ష్మీబాయి, రాము, గంగారావు, ఆనందరావు, వెంకటేశ్వరరావు, గోపి, నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో ఉచిత వైద్య శిబిరం

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. కీళ్లనొప్పులు, గ్యాస్ట్రబుల్, జ్వరం, జలుబు, దగ్గు, షుగర్, బీపీ, తదితర వ్యాధులతో బాధపడుతున్న 89 మందికి డాక్టర్ వెంకట్‌లాల్, సమీర వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల బారినపడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరమ్మ, ఎంపీటీసీ యశోద, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎస్ఎం సుగుణ, ఫార్మాసిస్టు శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జేవీఆర్ ప్రిన్సిపాల్‌గా విజయ్‌కుమార్



విజయ్‌కుమార్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కొవ్వాడ విజయ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించబడిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నియామకంలో పదోన్నతి పొందిన ఆయనకు ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ జి.వీరన్న, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానం

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం, వనంవారికిష్టాపురంలలో ఇటీవల వెల్లడించిన కానిస్టేబుళ్ల ఫలితాల్లో ఆయా గ్రామాలకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన ఎస్‌కే జావిద్‌ను ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, కానిస్టేబుల్ గోపి, ఉప సర్పంచ్ బోసు, గ్రామస్తులు జలీల్, షేక్ అమీన్, కాసిం, న్యూలక్ష్మీపురంలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన కొరుట్ల స్వరూపను మైనార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ అజ్గర్, సర్పంచ్ వాకదాని కన్నయ్య, వార్డు మెంబర్ రఫీ, శ్రీను, రాజు, బసవయ్య, నజీర్, వీరయ్య లు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

బీఆర్ఎస్‌లో చేరిక


కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరులో కాంగ్రెస్, సీపీఎం పార్టీల నుంచి 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరాయి. మండలాధ్యక్షుడు పాలెపు రామారావు సమక్షంలో అలవాల కృష్ణయ్య, మోదుగు విజయకృష్ణ, కంచెపోగు రామకృష్ణ, సంజీవరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంచెపోగు నాగరాజు, వెంకటమ్మ, ఉషారాణి, నాగమణి, క్రిలెనిన్, పెద్దలాలు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలను ఒకేసారి రద్దు చేయాలి

ముదిగొండ: రైతు రుణాలను ఒకే సారి రద్దు చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిగొండ మండలం కమలాపురంలో శుక్రవారం జరిగిన కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రైతుల పరిస్థితులు చాలా దుర్భంగా మారాయని అన్నారు. బ్యాంకుల్లో వడ్డీల భారం తప్ప ఎలాంటి లాభం లేదని పేర్కొన్నారు. రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతామని హెచ్చరించారు. యూరియాను సొసైటీల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ వెంగళరావు, ఆదినారాయణరెడ్డి, నాయకులు కొమ్మినేని రమేష్‌బాబు, తాటికొండ రమేష్, పుల్లారెడ్డి, బాబురాంరెడ్డి, వీరరాఘవులు, అంజయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

కొణిజర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోసు మధు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి, దళితబంధు పథకాలు కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే కాకుండా నిజమైన అర్హులందరికీ వర్తింప చేయాలన్నారు. ఖమ్మం నుంచి అమ్మపాలెం, చిన్నగోపతి, పెద్దగోపతి గ్రామాల మీదుగా పెద్దమునగాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం పలువురు అధికారులు గత మూడు నెలల కాలంలో తమ తమ శాఖల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి సురేష్

మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ.. మండలంలో జ్వరాల తీవ్రత ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి




ఫ్రైడే డ్రైడేను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం

సాక్షి ఎఫెక్ట్..

సత్తుపల్లిటౌన్: జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.సీతారాం అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలో డ్రైడే.. ఫ్రైడే కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'సత్తుపల్లికి జ్వరమొచ్చింది..' శీర్షికన 'సాక్షి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వైద్య, ఆరోగ్య సిబ్బందితో అన్ని కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లి పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం పీహెచ్‌సీ వైద్యులు ఆర్.అవినాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం..

టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులుగా సువర్ణపాల్, నరేష్..



సువర్ణపాల్, నరేష్

కల్లూరు: టీఎన్జీవోస్ కల్లూరు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా సువర్ణపాల్, నరేష్ నియమితులయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు వజీరుద్దీన్ పదోన్నతితో బదిలీపై వెళ్లడంతో ఆ స్థానాన్ని భర్తీ చేశారు. ఈ మేరకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్.సాగర్ ఆధ్వర్యాన శుక్రవారం స్థానిక మార్కెట్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఈ నియామకానికి ప్రకటించారు. అలాగే, హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యేను యూనియన్ బాధ్యులు కలవగా కల్లూరు, సత్తుపల్లిల్లో భవన నిర్మాణాలకు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు జీఎస్.ప్రసాద్‌రావు, నీరుకొండ చంద్రశేఖర్, నాగుల్‌మీరా, భాగం పవన్, విజయప్రకాష్, పి.కృష్ణ, వెంకటరెడ్డి, స్వప్న, శాబాసు జ్యోతి, అఖిల, బుద్దా రామకృష్ణ, ఫిరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచ్ మురళి దంపతులు

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఇటుకల మురళి దంపతులు తన సొంత ఖర్చులతో పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ ధనమ్మ, సూపర్‌వైజర్ షేక్.బీజాన్‌బీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రామానుజవరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు

తల్లాడ: మండలంలో శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పలు గ్రామాల్లో రూ.5.60 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తల్లాడలో అంబేడ్కర్‌కమ్యూనిటీ హాలుకు, కలకొడిమ, బస్వాపురం, నారాయణపురం, పినపాకలో ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పినపాక, వెంకటాపురంలో గ్రామాల్లో ఖబర్‌స్థాన్ నిర్మాణాలకు, రామానుజవరంలో లెవల్ బ్రిడ్జికి, ముద్దునూరులో, మిట్టపల్లి–ముచ్చవరం గ్రావెల్ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో ఇతర పార్టీల ప్రజలు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, వైరా ఎంఎసీ వైస్ చైర్మన్ భద్రరాజు, తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి, ఆశీర్వాదం, కోటారెడ్డి, జీవీఆర్, వెంకటేశ్వరరావు, చలపతి, నరేష్‌రాజు, ఈసూబ్ పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి



బోనకల్: సమావేశంలో పాల్గొన్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్, తదితరులు

బోనకల్: మూడు సార్లు ఓటు వృథా అయిందని మధిర నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ బోనకల్, మంత్రి కేటీఆర్ సత్తుపల్లి పర్యటనకు వచ్చిన సందర్భాల్లో దళితబంధు విషయమై వారితో మాట్లాడానని.. దీంతో బోనకల్ మండలానికి దళితబంధు ఇవ్వడం జరిగిందన్నారు. చింతకాని మండలంలోని 3,462 మందిని దళితబంధు పథకానికి ఎంపిక చేసి వారికి రూ.10 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కావున ప్రజలు ఎవరి మాయమాటలు నమ్మొద్దని.. అధికారులు నేరుగా మీ ఇంటికి వచ్చి దళితబంధు ఇస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీను, మండలాధ్యక్షుడు మల్లిఖార్జున్, రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్ జంగా రవి, ఇటికాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ..

ఎర్రుపాలెం: మండలంలోని తహసీల్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న బతుమ్మ చీరలను మహిళలకు జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ శుక్రవారం పంపిణీ చేశారు. అదే విధంగా కల్యాణలక్ష్మి చెక్కులు, స్పోర్ట్స్ కిట్లు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవిత, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, సర్పంచ్‌లు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, అప్పారావు, భాస్కరరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంగయ్య సేవలు అభినందనీయం



సంగయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఎల్పీ నేత భట్టి, తదితరులు

మధిరరూరల్: మధిర ప్రాంత అభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోధుడు పాముల సంగయ్య అందించిన సేవలు అభినందనీయమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని చిలుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మధిర మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత సంగయ్య విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో జన్మించి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, వార్డు మెంబర్ నుంచి ఎంపీపీ వరకు అనేక పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు సంగయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, నాయకులు నవీన్ రెడ్డి, బాలరాజు, రవికుమార్, గ్రామ సర్పంచ్ సంధ్య, వంశీకృష్ణ, వెంకయ్య బాబు పాల్గొన్నారు.

న్యాయవాదుల వినతి..

మధిర: మధిర కోర్టు భవన నిర్మాణం వెంటనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసిన న్యాయవాదులు సమస్యను వివరించారు. పాత కోర్టు భవనం శిథిలావస్థకు చేరినందున నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అయితే భవన నిర్మాణాన్ని ప్రారంభించడం లేదని తెలిపారు. ఈ విషయంపై భట్టి స్పందిస్తూ.. తెలంగాణ రాష్ట్ర న్యాయ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి త్వరలోనే కోర్టు భవన నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రారంభించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, భవన నిర్మాణ సమితి అధ్యక్షుడు కట్టా పూర్ణచంద్రరావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, సుంకు మోహన్ దాస్, దిరిశాల జగన్మోహన్‌రావు, చావలి రామరాజు తదితరులు ఉన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు

సత్తుపల్లి: గృహ రుణాల కోసం సుందరం ఫైనాన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు అన్నారు. సత్తుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ కార్యాలయాన్ని శుక్రవారం తెలంగాణ రీజియన్ సుందరం ఫైనాన్స్ హోంలోన్స్ ఏజీఎం బి.మల్లేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో 16 బ్రాంచ్‌లలో 50వేల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని ఏజీఎం మల్లేశ్వరరావు తెలిపారు. సరాసరి రూ.12వేల కోట్లు టర్నోవర్ నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ రవిప్రసాద్, బ్రాంచ్ మేనేజర్లు ఎస్‌కే మౌలాలీ, సత్యనారాయణ, సిబ్బంది రత్నకుమార్, విజయ్, పూర్ణ, నరేష్, ఉపేందర్, పరిమితరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు హాజరుకావాలి

ముదిగొండ: ముదిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు శుక్రవారం పెద్ద మొత్తంలో కళాశాలకు డుమ్మా కొట్టారు. ప్రిన్సిపల్ ఆదేశాల మేరకు అధ్యాపకులు గోకినేపల్లిలోని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. కళాశాలకు తరచూ గైర్హాజరు కావడానికి కారణాలు తెలుసుకుని హాజయ్యేలా సూచనలు చేశారు. కళాశాలకు ప్రతీ రోజు హాజరై ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలని అధ్యాపకులు పి.వెంకటనారాయణ, జె.వెంకన్న, టి.శ్రీనివాస్, కె.శేషుప్రసాద్‌లు కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

చింతకాని: ఆశా కార్యకర్తల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆశా కార్యకర్తల యూనియన్ మండల అధ్యక్షురాలు కొప్పెర కమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. మండలంలోని తహసీల్ ఎదుట ఆశాలు చేపట్టిన సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు పొలకుర్తి రాంబాయమ్మ, సభ్యులు సుజాత, ఉష, లక్ష్మి, స్వరూప, జ్ఞానసుందరి తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల రాస్తారోకో

కారేపల్లి: తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ.. మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు కారేపల్లి క్రాస్‌రోడ్డులో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. దీంతో ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు నినాదించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పుష్ప, కల్పనా, సాగరిక, కవిత, జయ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలు పంపిణీ



రుణాలు అందిస్తున్న పాలెపు రామారావు

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 36మంది రైతులకు 14.52 లక్షలను సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు అందించారు. గతంలో వ్యవసాయ రుణాలు పొందిన రైతులు కాకుండా కొత్తగా 36 మంది రైతులకు రుణాలు మంజూరు చేసినట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహకారబ్యాంకు మేనేజర్ సౌజన్య, డైరెక్టర్లు, బ్యాంకు సూపర్ వైజర్, సొసైటీ సీఈఓ మురళీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.